## అభివృద్ధి పనులకు 'చేయి' వేయండి
# సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..
### చిట్యాల మున్సిపాలిటీలో ఎమ్మెల్యే వేముల వీరేశం ముమ్మర ప్రచారం..



**చిట్యాల మహా :** చిట్యాల పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందజేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.02వ వార్డు అభ్యర్థి జడల పూలమ్మ - చిన్న మల్లయ్య, 09వ వార్డు అభ్యర్థి ఏర్పుల పరమేష్, 10వ వార్డు అభ్యర్థి సిలువేరు మౌనిక - శేఖర్ గార్ల తరపున ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేసే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.వార్డుల్లోని సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు.సొంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే 3500 ఇళ్లను మంజూరు చేసి రికార్డు సృష్టించామని చిట్యాలలోనే 240 ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత తమదేనని తెలిపారు.ఇప్పటికే వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించామని డ్రెయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల వంటి విప్లవాత్మక పథకాలను అమలు చేస్తోంది" అని వీరేశం పేర్కొన్నారు. తాను పేదల కష్టాలు తెలిసిన వ్యక్తినని అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు .ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 18వ డివిజన్‌లో జోరుగా ప్రచారం మారుతున్న సమీకరణాలు!
### కాంగ్రెస్ రెబల్, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ఆలకుంట్ల ఝాన్సీరాణి గెలపు ఖాయం అంటున్న ఓటర్లు..

**నల్గొండ మహా:** నల్గొండ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల బరిలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రచార పర్వం ఊపందుకుంటున్న తరుణంలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి, దక్కకపోవడంతో రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన చిగుర్ల లలిత సురేష్, అలాగే స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగిన సింగం రమణ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. వీరు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడమే కాకుండా, 'సింహం' గుర్తుపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలకుంట్ల ఝాన్సీరాణి నాగరత్నం రాజుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా తాము వెనక్కి తగ్గి, ఝాన్సీరాణి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా లలిత సురేష్, సింగం రమణ స్పష్టం చేశారు. మద్దతు ప్రకటించిన అనంతరం వారు ఝాన్సీరాణితో కలిసి కాలనీల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. "సింహం గుర్తుపై ఓటు వేసి ఝాన్సీరాణిని భారీ మెజార్టీతో గెలిపించాలి" అని వారు ఓటర్లను అభ్యర్థించారు. తమకు మద్దతు తెలిపిన నాయకులకు ఆలకుంట్ల దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



హోరాహోరీగా ప్రచారం..

ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే డివిజన్‌లో ప్రధాన పోటీ అధికార కాంగ్రెస్ అభ్యర్థికి, స్వతంత్ర అభ్యర్థి ఝాన్సీరాణికి మధ్యే నెలకొన్నట్లు కనిపిస్తోంది. ఆలకుంట్ల వర్గం నిశ్శబ్దంగా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ దూసుకుపోతోంది. కాంగ్రెస్ అభ్యర్థికి సొంత పార్టీలోని అసమ్మతి సెగ తగులుతుండగా,ద ఝాన్సీరాణికి ఇతర అభ్యర్థుల మద్దతు తోడవ్వడం బలాన్నిచ్చింది."సింహ గర్జనతో ఝాన్సీరాణి విజయం ఖాయం" అంటూ డివిజన్‌లోని పలువురు ఓటర్లు చర్చించుకుంటున్నారు. తాజా పరిణామాలతో 18వ డివిజన్ రాజకీయం ఆసక్తిగా మారింది..

## వసతి గృహాల్లో సౌకర్యాలపై
# రాజీ పడొద్దు

- నాణ్యమైన భోజనం అందించాలి..
- విద్యార్థినులకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించాలి..
- మిర్యాలగూడ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ బి. చంద్రశేఖర్..

**మిర్యాలగూడ మహా :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ వార్డెన్లను ఆదేశించారు. బుధవారం ఆయన మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని (ఏ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని గదులు, వంటశాల, స్టోర్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, బియ్యం నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అధికారులను ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా బాలికలు స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.వసతి గృహంలో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. టీఎస్ఈ ఐడబ్ల్యుసి (TSEIWC) నిధుల ద్వారా భవనానికి మెరుగులు దిద్దాలని అధికారులకు సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డెన్‌ను ఆదేశించారు. ఈ తనిఖీలో హాస్టల్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో జోరుగా కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం
### పెద్ద సంఖ్యలో మద్దతు పలుకుతున్న ప్రజలు

**సంగారెడ్డి ప్రతినిధి :మహా :** సదాశివపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులిమామిడి మమత రాజు బుధవారం ఇంటింటికి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ,టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో 12వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తానని, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పులిమామిడి మమతా రాజు ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో చేపట్టాల్సిన పనులు పూర్తి చేయిస్తానన్నారు. అధికారంలో లేని పార్టీలకు ఓటు వేసి అభివృద్ధి దూరం చేసుకోవద్దని ఆమె సూచించారు. వార్డు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న
## కారు గుర్తు అభ్యర్థి
# కొత్తగొల్ల సోమశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి : మహా :** పట్టణంలోని ఎనిమిదో వార్డ్ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డ్‌అభివృద్ధి తో పాటు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామని కారు గుర్తు అభ్యర్థి కొత్తగొల్ల సోమశేఖర్ బుధవారం ఇంటింటి ప్రచారంలో అన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన కాంగ్రెస్.బాకీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్‌వి అన్నీ నీతిమాలిన పనులే..

- ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి శంకుస్థాపనలా..
- రైతు బంధు ఎగ్గొట్టి మళ్లీ మభ్యపెడుతున్నారు..
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ధ్వజం..

**నల్గొండ మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం నల్గొండలోని పానగల్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి రాజకీయాలన్నీ 'డైవర్షన్' పాలిటిక్స్ అని ప్రజలు ఆయన తీరును అసహ్యించుకుంటున్నారని విమర్శించారు.

**ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఈసీకి ఫిర్యాదు.**

మిర్యాలగూడ సభలో ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరు రాజ్యాంగ విరుద్ధమని జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ నిబంధనలను బేఖాతరు చేస్తూ రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. హడావుడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారు. దీనిపై ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. సభకు వచ్చి కొత్తగా నిధులు ఇచ్చిందేమీ లేదని కేవలం పాత చిల్లర మాటలు బూతులు మాట్లాడి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

**రైతు బంధు అనేది రైతుల హక్కు..**

రైతు బంధు పథకంపై ముఖ్యమంత్రి ప్రకటనలను జగదీష్ రెడ్డి తప్పుబట్టారు. రైతు బంధు అనేది రైతుల హక్కు. కానీ అధికారంలోకి వచ్చాక ఇప్పటికే మూడు సార్లు రైతులకు నామం పెట్టారు. ఇప్పుడు మళ్లీ మున్సిపల్ ఎన్నికలు రాగానే ఓట్ల కోసం రైతులకు మభ్యపెడుతూ మళ్ళీ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఎన్నికలు ఉన్నప్పుడే రైతు బంధు గుర్తుకు వస్తుందా? అని ప్రశ్నించారు. తెలంగాణ చరిత్రలో ఇంత 'పనికి రాని' ముఖ్యమంత్రిని ఎవరూ చూడలేదని ఘాటుగా విమర్శించారు.కొన్ని మీడియా సంస్థలు రేవంత్ రెడ్డి అబద్ధపు మాటలకు ఆహా ఓహో అంటూ వత్తాసు పలుకుతున్నాయని కానీ వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి మోసపు మాటలకు వైఫల్యాలకు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు చెప్పుతో కొట్టినట్లు సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 8 వార్డు అభివృద్ధికి కృషి చేస్తా..
### ప్రజలు ఆశీర్వదించి గెలిపించండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్

**సంగారెడ్డి ప్రతినిధి :మహా :** పట్టణంలోని ఎనిమిదో వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ వాడు అభివృద్ధి కోసం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహాయ సహకారాలతో వార్డును సుందరంగా తీరుస్తానని. ఈ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కె సాధ్యం...
### ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బరాడీ రేణుక శివ



**సంగారెడ్డి ప్రతినిధి :మహా :** అభివృద్ధి బిఆర్ఎస్ అది నేత కేసిఆర్ కే సాధ్యమనిజరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాటల గారెడితో మోసం చేస్తుందని వారి మాటలు నమ్మొద్దని 19 వార్డు కారు గుర్తు అభ్యర్థి భరాడి రేణుక శివ అన్నారు.బుధవారం ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని జరిగిందని స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి సహకారంతో వార్డును
# అభివృద్ధి చేస్తా..
### కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీ ప్రియ భరత్..

**సంగారెడ్డి ప్రతినిధి :మహా:** పార్టీ టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతోనే అభివృద్ధి చేస్తానని.జరగనున్న ఎన్నికల్లో ప్రజలు దీవించి గెలిపిస్తే 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మిప్రియ భారత్ అన్నారు. బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని వార్డు అభివృద్ధి కోసం టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహాయ సహకారాలతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి వార్డును సుందరంగా తీరుస్తామన్నారు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ కోడూరు శరత్చంద్ర. నాగరాజు. సురేష్. శంకర్ .హైమద్. గణేష్. మహబూబ్. తదితర కార్యకర్తలు

# చిరుపై ప్రేమతో అభిమానుల పాట
### చిరు చేతుల మీదుగా ఆవిష్కరణ

**సంగారెడ్డి ప్రతినిధి : మహా :** మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రేణుక చిరు అభిమాని చిరు పైన పాట ఆడియో చేసి అందించారు. చిరు చేతులమీదుగా ఆడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిరు అభిమానులు మాట్లాడుతూ చిరు లాంటి యువత రాజకీయాలలో ఉండాలని, ప్రజా సేవ ముందుంటాడని, వార్డులో ఏ సమస్య ఉన్నా కూడా తన సొంత డబ్బులతోనైనా సమస్యను తీరుస్తాడని, యువతకు ఆదర్శ వ్యక్తి అని, ఇలాంటివారు రాజకీయాలలో ఉన్నట్లయితే ప్రజాసేవ చేయడంలో చురుగ్గా పాల్గొంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో సద్దాం, సాజీద్, ఖదీర్, సలీం, తయ్యబు, హైమాద్, నాని, ఎజాస్, లడ్డు, రియాజ్, సర్వార్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షారాజిపేటలో సుడితో వున్న
# ఆవును చంపిన పెద్దపులి

**ఆలేరు, మహా:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజిపేటలో రైతు దూడల శ్రీధర్ ఆవును ఉదయం పెద్దపులి చంపి వేసింది ఈ విషయం తెలిసిన రైతు ఫారెస్టు అధికారులకు,పోలీసులకు తెలుపడంతో సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితులు సమీక్షించారుగత నెల 18 ,25 ,26,27 వ తేదీలతో పాటు ఈ నెల 1,3,4 తేదీలలో జిల్లాలోని తుర్కపల్లి, రాజుపేట, యాదగిరిగుట్ట, ఆలేరు మండలాలలో పలు గ్రామాలలో రైతుల పొలాల వద్ద ఆవులను,దూడలను చంపి తిన్నదిఅదే క్రమంలో నేడు శ్రీనివాస్ పురం, టంగుటూరు మీదుగా నేషనల్ హైవే దాటి షారాజిపేట వచ్చిందని ఫారెస్ట్ అధికాలు తెలిపారు..పులిని పట్టుకొనేందు అన్ని ప్రయత్నాలు చేస్తున్నమని దాని మూమెంట్ మాకు కూడ అర్థం కావడం లేదని జిల్లా ఫారెస్ట్ అధికారి ఫ్లాయింగ్ స్కాడ్ బాబ్జీ రామ్ తెలిపారుప్రజలు రైతులు అప్రమత్తం వుండాలని రాత్రి వేళ ఒటరిగా బావుల వద్దకు వెళ్లవద్దని అవసరమైతేగుంపులుగా వెళ్లాలని సూచించారుపెద్దపులి జాతీయ జంతువు కావడంతో దానికి హాని తలపెట్ట వద్దని కనిపిస్తే మాకు తెలుపాలన్నారు రైతుల ఆవులు,దూడల నష్టపరిహారం చెల్లించడంలో తమ వంతు కృషి చేస్తామన్నారుత్వరలోనే పులిని పట్టుకుంటామనిచెప్పారు.. సంఘటన స్థలాన్ని యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు, ఆలేరు సిఐ యాలాద్రి,ఫారెస్ట్ రేంజర్ రమేష్ నాయక్ ,పార్వతిదేవి అధికారులు పరిశీలించారు.

## మాటల గారడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మాటలు నమ్మొద్దు...

- నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే 6వార్డును అభివృద్ధి చేస్తా....
- బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నాగుల మాణెమ్మ

**సంగారెడ్డి ప్రతినిధి :మహా :**జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాటల గారెడితో మోసం చేస్తుందని వారి మాటలు నమ్మొద్దని 6వార్డు కారు గుర్తు అభ్యర్థి నాగుల మాణేమ్మ అన్నారు.బుధవారం ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని జరిగిందని స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వెల్టూర్ సర్పంచ్ కిష్టయ్య ,మాజీ సర్పంచ్ సత్య నారాయణ , పార్టీ శ్రేణులు,వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపల్
# ఎన్నికల్లో బొందపెట్టాలి
### మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఈరోజు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని 02,13,12 వార్డులలో BRS పార్టీ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి , సందర్భంగా ఆయా వార్డులలోని కాలనీలలో పర్యటిస్తూ కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు,గతంలో జరిగిన అభివృద్ధి ఏమిటి ,ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటిఅని ఆలోచించి ఓటు వేయాలి అని కోరారు,గత ప్రభుత్వంలో నాగర్ కర్నూల్ పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వాటిని ప్రజలకు వివరిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు చేస్తున్న మోసాలను బాకీ కార్డు ద్వారా ప్రజలకు వివరించారు.

## రాష్ట్రంలో మార్పు గాలి వీస్తోంది...
# బిజెపి విజయం ఖాయం

- నిజాయితీ,అభివృద్ధి, భరోసా... మూడు చింతలపల్లిలో బిజెపి గెలుపే లక్ష్యం
- కాంగ్రెస్,బిఆర్ఎస్ ఎంత ప్రలోభ పెట్టినా ఓట్లు రావు
- మేడ్చల్ బీజేపీ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్, మహా :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో బిజెపి అభ్యర్థుల గెలుపునకు మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు ఘనంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డుల వారీగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడి బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టినా ప్రజలు మోసపోయే పరిస్థితి లేదన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, నిజాయితీగల పాలనకే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. డబ్బులు, మద్యం వంటి ప్రలోభాలతో కొంతకాలం రాజకీయ లాభం పొందవచ్చేమో కానీ ప్రజల ఆశీర్వాదం మాత్రం అందుకోలేరన్నారు. బిజెపియే నిజమైన అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి బిజెపి అభ్యర్థులు గెలవడం అత్యంత అవసరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలంటే స్థానిక సంస్థలలో కూడా బిజెపి ప్రతినిధులే ఉండాలని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి ప్రచారానికి విశేష స్పందన లభించిందని, ప్రతి వార్డులో బిజెపి అభ్యర్థులకు అనుకూల వాతావరణం కనిపిస్తోందని సుదర్శన్ రెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో మూడ్చింతనపల్లి మున్సిపాలిటీలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం...

- చేతి గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి...
- 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

**సంగారెడ్డి ప్రతినిధి : మహా:** అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని 14వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిన్ ఫాతిమా చోటు బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉండి తమ వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, కళ్యాణ్ రాజు, గురుగుల నాగరాజు , వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.